# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 14 డిసెంబర్ 2024 | ■ 10 పేజీలు


## గ్రూప్-2 పరీక్షలకు పటిష్ట బందోబస్తు

- అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
- నిమిషం ఆలస్యమైన అనుమ లేదు..
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన
- కుమ్రుంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ శ్రీనివాస రావు వెల్లడి..



## నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

బోథ్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా





# ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

- మాది రైతు పక్షపాత ప్రభుత్వం
- తొలి ప్రాధాన్యం కర్షకులకే..
- బీఆర్ఎస్, బీజేపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- బీఆర్ఎస్‌వి చిల్లర రాజీకీయాలు
- అనవసరంగా రైతులను రెచ్చగొట్టి రాజకీయం చేస్తున్నారు
- ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి..
- బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క
- ఉత్తమ విద్యే లక్ష్యంగా బాసర ట్రిపుల్ ఐటీని తీర్చిదిద్దుతాం..
- విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- విద్యార్థులో ముఖాముఖి..
- ట్రిపుల్ ఐటికి రూ.కోటి మంజూరు

ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ట ప్రచారాన్ని ప్రతీ కార్యకర్త ఎండగట్టాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా బాసరలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాకు చేరుకున్న ఇన్‌చార్జ్ మంత్రి సీతక్కను మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్ ఘన స్వాగతం పలికారు. రైతు భరోసాను ప్రభుత్వం తప్పక అందిస్తుందని ప్రతిపక్ష పార్టీలు కావాలని రైతు భరోసాపై తప్పుడు ప్రచారం చేపడుతున్నాయని రైతులు నమ్మొద్దని సూచించారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, వరి రైతులకు అందిస్తున్న 500 రూపాయల బోనస్, 200 యూనిట్ల కరెంటు మాఫీ, ఉచిత బస్సు, పథకాలను అందిస్తున్నాట్లు మంత్రి తెలిపారు. నిర్మల్ జిల్లాలోని దిల్వాల్‌పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ కి అనుమతులను గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ఉసి గోల్పోతుందని ఆరోపించారు. అభివృద్ధికి ఓట్లు పడలేదు గాని అక్షింతలకు ఓట్లు పడ్డాయి నిరాశగా ఉన్నా, ప్రభుత్వం అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. బాసర ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టినట్టు మంత్రి సీతక్క వెల్లడించారు.

## జన్నారం అటవీ డివిజన్ కార్యాలయం ఫర్నిచర్ సీజ్

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అటవీ డివిజన్ కార్యాలయంలో గోదావరిఖని లేబర్ కోర్ట్ ఆదేశాల మేరకు లక్షట్ పేట కోర్టు అధికారులు, ఎండి యూసిఫ్, ప్రాసెస్ సర్వేయర్లు సాయికుమార్ సంధ్యారాణి శుక్రవారం ఎఫ్డిఓ కార్యాలయంలోని ఫర్నిచర్‌ను సీజ్ చేశారు. జన్నారం డివిజన్ కార్యాలయంలో అనిమల్ ట్రాకర్‌గా విధులు నిర్వహిస్తున్న లింగయ్యను అటవీ డివిజన్ అధికారులు ఇటీవల తొలిగించారు.



## మహిళల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం..
- నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లలాంటివి
- విమర్శలను పట్టించుకోను
- ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క పట్టణ సమీపంలోని మాస్కాపూర్ అర్బన్ పార్క్‌ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇచ్చిన హామీని అమలు చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



## ఉద్యోగాలు.. ఇప్పిస్తానని మోసం

- ఇద్దరిపై కేసు నమోదు
- బోథ్ మండలంలో ఘటన

## వణికిస్తున్న చలి

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు...
- గజగజలాడుతున్న ఏజెన్సీ



## సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ..

### అన్నదాతకు కొత్త ఆశలు

- మరమ్మతు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- రూ.50కోట్లతో గడ్డన్న వాగు సస్యశ్యామలం
- చరాల ప్రాజెక్టు మరమ్మతు షురూ
- కడెం అదనపు గేట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- స్వర్ణ కాలువల లైనింగ్‌కు చర్యలు..

నిర్మల్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. దశాబ్దకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి రైతుల కోసం సర్కారు నిర్ణయం అన్నదాతలకు కొత్త ఆశలు కలిగిస్తున్నది.

# ఉత్తమ విద్యే లక్ష్యంగా ట్రిపుల్ ఐటీని తీర్చిదిద్దుతాం



- విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- బాసర ట్రిపుల్ ఐటీని సందర్శించిన మంత్రి సీతక్క
- కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులతో ముఖాముఖి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సీతక్క
- విద్యార్థుల సమస్యల గురించి సీఎంతో చర్చిస్తా
- తక్షణమే కోటి రూపాయల నిధులు ట్రిపుల్ ఐటీకి మంజూరు చేయాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశం..
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్



**బాసర, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఉత్తమ విద్యే లక్ష్యంగా బాసర ట్రిపుల్ఐటిని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆర్జీయూకేటీ బాసరను మంత్రి సందర్శించారు. క్యాంపస్ కు చేరుకున్న మంత్రి కి జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైస్ ఛాన్సలర్, విద్యార్థులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సమావేశ మందిరంలో అధికారులతో కలిసి మంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వీసి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సులు, భోజన శాల, వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని, ఫ్యాకల్టీ సరిపడా లేక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. స్టూడెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, అమ్మాయిల కోసం గైనకాలజిస్ట్ ను ప్రత్యేకంగా ఇక్కడే ఉంచాలని కోరారు. స్కాలర్ షిప్స్ లేక సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని తెలిపారు. బెడ్స్, జనరల్ స్టోర్, కౌన్సిలర్ లు, స్టేడియం, మెస్ కాంట్రాక్టర్ ను మార్చాలని, మెస్ ల సంఖ్యను పెంచాలని కోరారు. ఇంజనీర్ విద్యార్థులకు లాప్టాప్ లు, ఇంటర్నెట్ సదుపాయం వైఫై, లైబ్రరీ లో వివిధ కంపిటేషన్ పుస్తకాలు, క్రీడలకు సంబంధించి పీడి లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు మంత్రిని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటీ తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు





తక్షణం 1 కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. విద్యార్థులందరిని కలవడం ఆనందంగా ఉందని, బాసర సరస్వతీ దేవీ ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి ప్రభుత్వం 2008లో ఐఐఐటి ప్రారంభించిందని తెలిపారు. ఆర్జీయూకేటీ బాసరను ఉత్తమ విద్యా సంస్థగా ఎదిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు ప్రతిష్టాత్మకమైన పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. క్యాంపస్ లో దాదాపు 9 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, నాణ్యమైన విద్యానందించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటిలో ప్రవేశాలు పొందుతారని, విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. బాసర ఐఐఐటి పూర్వ విద్యార్థులు దేశంలో వివిధ రంగాలలో రానిస్తున్నారని, విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, ప్రజాప్రతినిధులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్, ఎంఎల్సిలు బాలూరి వెంకట్, దండే విట్టల్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడివో అశోక్, అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం

### ఇద్దరిపై కేసు నమోదు..

**బోథ్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సంపత్ నాయక్ తండా, గన్పూర్, టివిటి గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తుల నుంచి రూ. 5 లక్షల 50 వేలను కరీంనగర్ కు చెందిన వ్యక్తులు వసూలు చేశారు. సంపత్ నాయక్ తండాకు చెందిన రాథోడ్ సంజీవ్ ఈ విషయమై గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లాకు చెందిన సతీష్, రేష్మ అనే ఇరువురు వ్యక్తులు సంపత్ నాయక్ తండాకు చెందిన రాథోడ్ వినోద్ ద్వారా ఫోన్ లో పరిచయం అయ్యారు. అయితే వారు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి సంపత్ నాయక్ తండా కు చెందిన రాథోడ్ సంజీవ్ వద్ద రూ.ఒక లక్ష 50 వేలు తీసుకుని నామమాత్రపు ఉద్యోగం ఇప్పించారు. కొన్నాళ్లకు ఆ ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేగాక అదే గ్రామానికి చెందిన రాథోడ్ బాపురావు వద్దరూ. ఒక లక్ష ఇరవై వేలు తీసుకుని కార్గో కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేయడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘన్పూర్ గ్రామానికి చెందిన చౌహాన్ మచ్చేందర్ వద్ద టివిటి గ్రామానికి చెందిన ఆత్రం బాలు, ఆత్రం జంగు సంపత్ నాయక్ తండా కు చెందిన రాథోడ్ దినేష్ ల వద్ద నుండి మొత్తం రూ.ఐదు లక్షల 50 వేలు తీసుకోవడం జరిగింది. అయితే డబ్బులు తీసుకున్న వారు బాధితులకు ఉద్యోగాలు ఇప్పించకపోగా తిరిగి ఫోన్లను లిఫ్ట్ చేయకపోవడంతో సంవత్సరం వేచి ఉండి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో తాము నమ్మి మోసపోయామని సదరు వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**లోకేశ్వరం, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం 33 కేవీ సబ్ స్టేషన్ విద్యుత్ మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వేను

## సమర్ధవంతంగా నిర్వహించాలి





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

**మంచిర్యాల, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 22, 24 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్- 2 పరీక్షలకు పటిష్ట భద్రత



**ఆసిఫాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రూప్ 2 పరీక్షల్లో భద్రత ఏర్పాట్లపై పోలీసులు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ ఎస్ఎస్- 163 సెక్షన్ విధించినట్టు తెలిపారు. పరీక్ష కేం ద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్లు మూసివేయాలన్నారు. 500 మీటర్ల పరిధి లో ఎవరూ తిరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష రాసే అభ్య ర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఐడీ కార్డు, హాల్ టికెట్, పెన్‌మాత్రమే అనుమతించాలని సూచించారు.

### మహిళా సమాఖ్య భవన

## ఏర్పాటుకు స్థల పరిశీలన

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



**మంచిర్యాల, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ప్రకారం జిల్లా కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోగల పాత మంచిర్యాల ప్రాంతంలో మహిళ సమాఖ్య భవన ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మూడు రోజులు పత్తి

## కొనుగోళ్లు బంద్

**ఇచ్చోడ, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
రేపటి నుంచి ఈనెల 16వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. పత్తి నిల్వలు పేరుకుపోవడంతో ఇచ్చోడ మండల కేంద్రంలోని రాణి జిన్నింగ్, గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ రాణి కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోళ్లు మూడు రోజులపాటు బంద్ చేశారు. రైతులు ఎవ్వరూ పత్తిని తీసుకురావద్దని అధికారులు తెలి పారు. 17న కొనుగోళ్లు మొదలవుతాయన్నారు.





# మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా - పొరపాట్లకు తావివ్వకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**బోథ్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)** శనివారం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క బోథ్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లను ఆదిలాబాద్ జిల్లా రాజర్షి షా పరిశీలించారు. శుక్రవారం ఆయన బోథ్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ ఇంఛార్జి మంత్రి సీతక్క బోథ్‌లో పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నందున కలెక్టర్ అందుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మంత్రి సీతక్క నేరడిగొండ బాలికల ఆశ్రమ పాఠశాల లో మధ్యహ్నం ఒంటి గంటకు డైట్ మెనూ ప్రారంభించి విద్యార్థులతో భోజనం చేస్తారని అన్నారు. అనంతరం పరిచయగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ, లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేస్తారని ఆయన తెలిపారు. అనంతరం రూ.63 లక్షలతో నూతనంగా నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోపల, బయట పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, తహసీల్దార్ సుభాష్ చందర్ పాల్గొన్నారు.



# చిన్నారుల పెద్ద మనసు

## ఫుడ్ ఫెస్టివల్‌లో వచ్చిన డబ్బులతో దుప్పట్ల పంపిణీ

## చిన్నారులను అభినందించిన పలువురు...

**ఇచ్చోడ, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత కొన్నిరోజులుగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది.. దీంతో పేదలు, నిరాశ్రయులు చలికి వణిపోతున్నారు.. రోడ్లపై ఎక్కడా చూసినా చూసినా హృదయ విదారక దృశ్యాలే. చలి బారి నుంచి వారిని ఆదుకునేందుకు పలువురు ముందుకు వచ్చారు.. తమ వంతుగా సహాయం చేశారు. చాలా మంది పెద్ద మనసు చాటుకున్నారు. అయితే.. తాజాగా ఇచ్చోగ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన చిన్నారులు.. మేము సైతం అంటూ ముందుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే చిట్టి చేతులతో పెద్ద సాయమే చేశారు.

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల యందు విద్యార్థుల చేత ఫుడ్ ఫెస్టివల్,కూరగాయల మార్కెట్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెచ్చినటువంటి వివిధ రకాల ఆహారపదార్థలు, కూరగాయలను అమ్మడం జరిగింది. వచ్చినటువంటి ఆదాయంలో సగ భాగం డబ్బులతో విద్యార్థులు దుప్పట్లు కొనుగులు చేసి ముసలి వాళ్లకు, అనాథలకు విద్యార్థులు దుప్పట్లు అందచేశారు. విద్యార్థులు వారికి వచ్చిన ఆదాయాన్ని ఇలా సమాజసేవకు అంకితం చేయడంతో, విద్యార్తులు చేసిన పనికి పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ్, గణేష్, రాకేష్, సంజయ్ పాల్గొన్నారు.



# మహిళలకు చట్టాలపై అవగాహనా సదస్సు




**వాంకిడి, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)** జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో వాంకిడి మండల్ బండార విలేజ్‌లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద ఫోన్ నంబర్ 8712670564కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది, షీటీం సభ్యులు శ్రీలత మరియు సప్న పాల్గొన్నారు.

## 20 నుంచి అమ్మవారి

# బ్రహ్మోత్సవాలు..

**ఇచ్చోడ, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)** సంతోషిమాత 21 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 20 నుంచి మండల కేంద్రంలోని సంతోషిమాత అమ్మవారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలియజేశారు. 20న బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు 21న ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఏడు గంటలకు వేద పటణంలో 9 గంటలకు గణపతి పూజ, నవగ్రహ పూజ అష్టదిక్పాలక పూజ, పూర్ణాహుతి 22న అమ్మవారి పల్లకి సేవ, నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.





# వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

## బోధ్ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**బోథ్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)** బోథ్ మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని, విద్యార్థుల కొరకు వండిన వంటలను, విద్యార్థులకు అందించే బియ్యాన్ని , సరుకులను పరిశీలించారు. సరుకులు పాడవకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, బియ్యం ఏ రోజుకారోజు సరిపడినంత తీసుకొని వాడుకోవాలని, బియ్యం కింద పడేసి వేస్ట్ చేయొద్దని తెలిపారు. వంట కోసం, తాగునీటి కొరకు నీరు వాడుతున్నారో అడిగి తెలుసుకొని ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు. వంట చేసేటప్పుడు, విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే చేతులకు గ్లౌస్, నెత్తికి టోపీ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం, ఇతర సరుకులు, కూరగాయలు బాగా లేనట్లయితే తిరిగి పంపించి నాణ్యతా గల వస్తువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను టీచర్స్ రోజూ వస్తున్నారా? పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా ? ఇప్పటి వరకు ఎన్ని ఛాప్టర్లు అయ్యాయి? భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఈ రోజు మధ్యహ్నం భోజనంలో వండిన వంటలు మెనూ ప్రకారం చేశారా లేదా పరిశీలించి, మెనూ మారిందని విద్యార్థులకు రాగిజవా, కోడిగుడ్లు, చికెన్ కర్రీ, బటర్ మిల్క్ అందించడం జరుగుతుందని, ఆహార భద్రత కమిటి ప్రతీ రోజూ పర్యవేక్షించాలన్నారు. రేపటి డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ఆహ్వానించాలని వారు విద్యార్థులతో కలసి భోజనం చేస్తారని తెలిపారు. కలెక్టర్ వంట ఆర్డీఓ వినోద్ కుమార్, తదితరులున్నారు.







# మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధి

- నిర్మల్ కలెక్టరేట్ ప్రాంగణంలో అంబులెన్సులు, ఇందిరా మహిళా శక్తి, విజయ డైరీ క్యాంటీన్ల ప్రారంభం..
- ఇందిరమ్మ ఇండ్ల సర్వే సమర్ధవంతంగా పూర్తి చేయాలి
- అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలి..
- కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో జిల్లా అభివృద్ధిపై మంత్రి సీతక్క సమీక్ష

**నిర్మల్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ కలెక్టరేట్ ప్రాంగణంలో అంబులెన్సులు, ఇందిరా మహిళా శక్తి, విజయ డైరీ క్యాంటీన్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విటల్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం సమావేశం మందిరంలో అధికారులతో జిల్లా అభివృద్ధిపై మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లాలో 1లక్ష 93 వేల దరఖాస్తులు వచ్చాయని, సమర్ధవంతంగా సర్వే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 57 సంక్షేమ వసతి గృహాలలో బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని 30వేల విద్యార్థులకు పౌష్టికారం, వైద్య చికిత్సలతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పావలా వడ్డీకే కోటి మంది మహిళలకు రుణాలను అందిస్తామని అన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని అన్నారు. అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకున్నటువంటి జిల్లా మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. అనంతరం ఇందిరా క్రాంతి పథకం మహిళా సంఘాలకు 400 కోట్ల బ్యాంకి లింకేజీ చెక్కును, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమ్మ రక్షిత కార్యక్రమ పోస్టర్లను మంత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అధికారులు మహిళాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 15న సీఎం కప్ బేస్ బాల్
# జట్టు ఎంపిక పోటీలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
సీఎం కప్ బేస్ బాల్ మహిళా, పురుషుల జట్టు ఎంపిక పోటీలను ఈనెల 15న ఆదిలాబాద్ లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు డివైఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లోకి సీనియర్ క్రీడాకారులు ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు, జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని కోరారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18 నుంచి హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

## నేడు ఆదిలాబాద్‌లో పవర్ కట్

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తపూర్ సబ్ స్టేషన్ పరిధిలో గల లైన్‌ల మరమ్మతుల కొరకు శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనివల్ల మండలంలోని విద్యనగర్, భూక్తపూర్, ద్వారకానగర్, సినిమా రోడ్, మొచిగల్లీ, రానిసతిజి కాలనీ ఏరియాల్లలో విద్యుత్తు అంతరాయం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావున ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులందరు సహకరించాలని ఆయన కోరారు.

# ముధోల్‌లో మంత్రికి వినతుల వెల్లువ



**ముధోల్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కకు శుక్రవారం పలువురు వినతి పత్రంలను అందజేశారు. మంత్రి ముధోల్ గురుకుల పాఠశాలలో పెంచిన మెన్‌ను శుక్రవారం మంత్రి ప్రారంభించాల్సి ఉండగా సమయభావంతోరద్దు కావటంతో బాసర పర్యటన ముగించుకొని నిర్మల్ కు వెళ్తుండగా గురుకుల పాఠశాల ఎదుట ప్రజలు గుమిగూడి ఉండటంతో మంత్రి తన వాహనాన్ని కొంత సేపు ఆపారు. దీంతో జర్నలిస్టులు, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు, తో పాటు పలువురు మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. తాము ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ మంత్రి రోడ్డుపై వినతి పత్రాలను స్వీకరించారు. పలువురు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
సీఎం సహాయ నిధి పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ కొమురంభీం జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఆసిఫాబాద్ మండలం బూరుగుడా గ్రామ పంచాయతీకి చెందిన సాయికిరణ్ శ్రీనివాస్ కు 80,000 రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలు స్వీకరించిన ఆదిలాబాద్ విద్యుత్ శాఖ

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు వారి సమస్యల పరిష్కరం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యుత్తు వినియోగదారుల హక్కుల ఫోరం చైర్పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆదిలాబాద్, దస్నాపూర్, మావల, ఆదిలాబాద్ రూరల్ ప్రాంతాల విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించగా స్పందన లభించింది. లూస్ వైర్లు, అదనపు స్తంభాల ఏర్పాటు, విద్యుత్తు బిల్లుల తప్పిదాలకు సంబంధించి 10 అర్జీలు రాగా అందులో నాలుగింటిని అప్పటికప్పుడే పరిష్కరించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకుంటు వాటి పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్తు వినియోగదారుల హక్కుల ఫోరం చైర్పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. వివిధ సమస్యలపై పది అర్జీలు వచ్చాయన్నారు. చిన్నచిన్న సమస్యలకు గ్రీవెన్స్ లో అర్జీలు పెడుతున్నారన్నారు. ముందుగా సమస్యలపై కార్యాలయంలో అర్జీలు ఇవ్వాలన్నారు. అక్కడ పరిష్కారం కాకపోయిన, నిర్లక్ష్యం వహించిన



తరువాత తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కఠినంతగా సమస్యలపైనే మాత్రమే గ్రీవెన్స్‌లో అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. వచ్చిన అర్జీల్లో కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్కారించడం జరిగిందని, కొన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు రామకృష్ణ, కిషన్లతో పాటు విద్యుత్తు శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్ ఉన్నారు.



## నాణ్యతలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు..

**దండేపల్లి, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఆహార నాణ్యతలో విద్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి యాదయ్య ఆదేశించారు. శుక్రవారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి వంటశాల గదులు, కూరగాయల నిల్వ వంట సామగ్రిని పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరుకులు, కూరగాయలు నాణ్యతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని డీఈవో ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల ప్రతిభను ఆయన పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి, తర్వాగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

## అడవుల సంరక్షణపై అవగాహన




**జన్నారం, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

అడవుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని ఎఫ్డీవో లాల్ భాయ్ అన్నారు. శుక్రవారం జన్నారం అటవీ డివిజన్లోని, జింకల పునరావాస కేంద్రం, బటర్ ఫ్లై గార్డెన్ గోండ్ గుడా బేస్ క్యాంపులలో రోటిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అవి వృక్షాలుగా తయారై వాతావరణ సమతుల్యతకు ఉపయోగపడతాయన్నారు. అటవీ అధికారులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరెపెల్లి విజయ్ కుమార్‌పై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలి

**నిర్మల్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని బాగులవాడ పాఠశాల ఉపాధ్యాయుడు ఆరెపల్లి విజయ్ కుమార్ పై సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేసి పునర్నియామకం చేయాలని పలు ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కు వినతి పత్రం అందజేశారు . వినతి పత్రం అందజేసిన వారిలో నిర్మల్ జిల్లా ఉద్యోగ ఐక్యవేదిక అధ్యక్షుడు ప్రభాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పిజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధాత్రిక రమేష్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎ అశోక్, పంచాయత్ రాజ్ ఉద్యోగుల సంఘ బాధ్యులు కె.శ్రీనివాస్ తదితరులున్నారు.



## ఆదిలాబాద్‌లో రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలు



**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఈనెల 14, 15, 16 తేదీలలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన్ వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్, రాజా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిటిడిసిలో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ చెకుముకి సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనికి 33 జిల్లాల నుండి 132 టీములు అనగా 396 మంది విద్యార్థులు, 132 గైడ్ టీచర్లు హాజరవుతున్నారన్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు జిల్లాకు వస్తున్నట్లు వెల్లడించారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాత పరీక్ష, ఆక్టివిటి రౌండ్, క్విజ్, విజువల్ రౌండ్, క్రియేటివ్ రౌండ్, సైన్స్ ప్రయోగాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. అలాగే, సైన్స్ సెమినార్లు, శాస్త్రవేత్తలతో ముఖాముకి, ఆకాశ దర్శనం, సైన్స్ ఎగ్జిబిషన్, మిరాకిల్ ఎక్స్పోజర్, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ మ్యాజిక్, సైన్స్ గేములు, చరిత్ర గతిని మార్చిన శాస్త్రవేత్తల ఎగ్జిబిషన్, ఫీల్డ్ ట్రిప్, పుస్తక ప్రదర్శన, సైన్స్ కార్నివాల్ (స్ట్రీట్ సైన్స్ షో), ఇస్రో ఎగ్జిబిషన్లు అదనపు ఆకర్షణలుగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని వివిధ సంస్థలు, సైన్స్ అభిమానులు, మేధావులు, నాయకులు, విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు లక్ష్మా రెడ్డి, రామచంద్రయ్య, రవిందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి ప్రణిత, జిల్లా అధ్యక్షాప్రధాన కార్యదర్శి ఉమాకాంత్, ఊశన్న, విరన్న పాల్గొన్నారు.

## దివ్యాంగుల కోసం ర్యాంపులు నిర్మించాలి



**నిర్మల్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగుల సౌకర్యం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ర్యాంపులు నిర్మించాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్సాక్ అలీ , ఫసి ఉద్దీన్లు కోరారు .శుక్రవారం ఈ మేరకు సివిల్ జడ్జ్ రాధిక ను కలుసుకొని వినతి పత్రం అందజేశారు. 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం ర్యాంపు ల నిర్మాణాలను తక్షణం చేపట్టాలని ఆ వినతిపత్రంలో కోరారు .సానుకూలంగా స్పందించిన జడ్జి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ర్యాంపుల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.

# వినియోగదారుల సౌకర్యార్థం ఇసుక తరలింపునకు చర్యలు





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని గృహ అవసరాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో అవసరమైన ఇసుక తరలింపుకు వినియోగదారులతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తో కలిసి రెవెన్యూ, పంచాయతీ, రోడ్లు భవనాలు, భూగర్భ జల, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల నుండి మరింత ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం వేంపల్లి, జైపూర్ మండలం వేలాల ఇసుక రిచ్ లకు పర్యావరణ అనుమతి తీసుకోవాలని, గ్రౌండ్ లెవెల్, ఫిజికల్ వెరిఫికేషన్, రీచ్ నిర్వహణకు ఇసుక నిల్వల భౌతిక అంచనా నివేదికల రూపకల్పన పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక అవసరాన్ని అంచనా నివేదిక రూపొందించాలని, ఇసుక రీచ్ లలో సిరిటేషన్ చేయాలని తెలిపారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో ఇసుక సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాణానికి దాదాపు 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ, భూగర్భ జల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలు పూర్తి చేయాలి




**మంచిర్యాల, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలు లక్ష్యాలను పూర్తి చేయాలని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ సూచించారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయని, వాటి వివరాలను రెండు రోజుల్లో తెలియజేయాలని సూచించారు. శిశు సంరక్షణ టీకాలను వంద శాతం చేయాలని, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఎక్స్‌పైరీ తేదీకి దగ్గరున్న మందులను తీసివేయాలని, ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. సుధాకర్‌నాయక్, ఉప వైద్యాధికారి ప్రశాంతి, డీపీవో నాందేవ్, బుక్కా వెంకటేశ్వర్, డాక్టర్లు మానస, సుచరిత, రమేష్, కిరణ్, లక్ష్మణ్, అవినాష్, సంపత్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 15న టీఎస్ యూటీఎఫ్ మహాసభలు



**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా ఆరవ మహాసభలను ఈనెల 15న నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తెలిపారు. మహాసభలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఆదివారం పట్టణంలోని న్యూ అంబెడ్కర్ భవనంలో ఈ మహాసభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, అనీల్ జాదవ్, విశిష్ఠ అతిథిగా కలెక్టర్ రాజర్షిషా, గౌరవ అతిథులుగా డీయూ ఓ టి.ప్రణీత, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఏఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వెంకట్ తదితరులు హాజరుకనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలో ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి పలు తిర్మణాలు చేయనున్నట్లు తెలిపారు. కావున ఈ మహాసభలకు ఉపాధ్యాయులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు ఎం స్వామి, ప్రధాన కార్యదర్శి వి అశోక్, ఉపాధ్యక్షులు సూర్య కుమార్, జిల్లా కార్యదర్శులు సి విలాస్, గౌస్ మొహియుద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్ కె శంకర్ పాల్గొన్నారు.



## పాఠశాలల సమయంలో మార్పులు చేయాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా పాఠశాలల సమయాల్లో మార్పులు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పేర్కొన్నారు. ఈ విషయమే శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీతను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ.. జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయన్నారు. తద్వారా చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోతుందన్నారు. ఉదయం సమయంలో స్కూల్ పిల్లలు చలితో ఇబ్బందులు పడకుండా పాఠశాలల టైమింగ్స్ ను మార్చాలని కోరారు. ఈ విషయమై డీఈవో సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

## చోరీ కేసులో దొంగ అరెస్టు



**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని జైజవాన్ నగర్ లో ఈనెల 8న జరిగిన చోరీ కేసును టూటౌన్ పోలీసులు చేదించారు. టూటౌన్ సీఐ కరుణాకర్ శుక్రవారం పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా కనిపించిన అయాన్ అనే వ్యక్తిని విచారించగా రూ. 15 వేలు, ఒక సెల్ ఫోన్ దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. అతని వద్దనుండి రూ. 5 వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామన్నారు. ఐడి పార్టీ సిబ్బంది నరేష్, ప్రవీణ్ తదితరులున్నారు.

## రాజీమార్గమే.. రాజమార్గం

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టులలో సంవత్సరాలపాటుగా పరిష్కరించబడని కేసులు రాజీ పడడంవల్ల తక్షణం పరిష్కరించబడి సమయం, డబ్బు లు, వృధా కాకుండా ఉంటాయన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయాన్ని పొంది ఉపశమనం పొంద వచ్చు అని తెలిపారు. ముఖ్యంగా లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకీ అర్హమైన క్రిమినల్ కేసులు, సి విల్ తగాదా కేసులు, ఆస్తి తగాదా సంబంధించిన కేసులు, కుటుంబ సమస్యల కేసులు, భార్యాభర్తల తగదా కేసులు, బ్యాంకు కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు ప్రమాదాల సంబంధిం చిన కేసులు, వైవాహిక వివాద కేసులు, చిట్ ఫండ్స్ కేసులు అన్ని రకాల కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్‌లో ఇరు వర్గాల కక్షి దారులు



సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. చిన్నచిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమ యాన్ని వృధా చేసుకోకుండా న్యాయవ్యవస్థ అందించిన ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో లోక్ అదాలత్ సందర్భంగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి, లోక్ అదాలత్‌లో రాజీ కావలసిన కక్షీదారులు రాజ మార్గంలో పోలీస్ స్టేషన్ సిబ్బందిని సంప్రదించవచ్చని, కోర్టు విధులను నిర్వర్తించే సిబ్బంది రాజీ కావలసిన సమాచారం అందిందిస్తారని తెలిపారు.

## ఉయ్యాలే.. ఉరితాడైయింది..

**బెల్లంపల్లి, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
పిల్లల సంతోషం కోసం సరదా కోసం కట్టిన ఉయ్యాల ఆ తల్లికి ఉరితాడైంది. పిల్లలను చూస్తూనే కన్నతల్లి ప్రాణ విడిచింది. హృదయ విదారకర ఈ సంఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని బెల్లంపల్లి బస్తికి చెందిన పోచంపల్లి నీరజ (42) ఉయ్యాలే ఉరితాడై దుర్మరణం చెందింది. నిన్న పిల్లల సరదా కోసం చీరతో కట్టిన ఉయ్యాల ఆమెను బలి తీసుకుంది. అంతకుముందే ఆమె ముగ్గురు పిల్లలను నవ్య, ధనుష్, సుచిత్ర లను ఉయ్యాల ఊపింది. అప్పటివరకు పిల్లలతో ఎంతో సరదాగా గడిపింది. సరదాగా ఇలా ఉయ్యాల ఊగాలని పిల్లలకు చూపిస్తూ నీరజ ఉయ్యాల ఊగింది. ఈ క్రమంలో ఉయ్యాల ఒకసారి తిరగబడి మెడకు చుట్టుకుంది. ఆమె మెడకు ఉయ్యాల బిగుసుకుంది. ఈ సంఘటన చూసిన ముగ్గురు పిల్లలు కేకలు వేయడంతో ఆమె అత్త ఆ కేకలు విని వెంటనే ఉయ్యాల వద్దకు హుటా హుటిన చేరుకుంది. అప్పటికే ఉయ్యాల మెడకు బిగుసుకుని నీరజ మృతి చెందింది. ఈ సంఘటన బెల్లంపల్లి బస్తీలో విషా దం నింపింది. తమను ఆడిపించడం కోసం ఏర్పాటు చేసిన ఉయ్యాలతో తల్లిని కోల్పోయిన ఆ పిల్లలు తల్లి కోసం గుండెల విసేల ఏడిచారు. ఈ సంఘటన అక్కడివారిని కలిచివేసింది. ఈ మేరకు బెల్లంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెవిలో పువ్వులు పెట్టుకొని ఎస్ఎస్ఏల నిరసన

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. శిబిరం వద్ద ఉద్యోగులందరు చెవిలో పెట్టు కొని వినూత్న నిరసన తెలిపారు. ఉద్యోగులు సమ్మె చేపదున్న కూడా ప్రభుత్వ స్పందించకోవడం దారుణమని అన్నారు. సమ్మెకు పలువురు తమ మద్దతు తెలియజేశారు. బహుజన్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, నేతలు యాదయ్య, పురుషోత్తం, మహేం దర్, రవీందర్, టిఎస్‌టిటిఎఫ్ నేతలు నరేష్ చంద్రకాంత్, కృష్ణారావు, తదితరులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

**ఉద్యోగుల సమ్మెకు ఎస్టీయూ మద్దతు..**
కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న సమ్మెకు ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మూగ శ్రీనివాస్, అశోక్ కుమార్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు బెజ్జంకి రవీంద్ర ఆధ్వర్యంలో ఎస్టియు జిల్లా శాఖ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియ జేశారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మూగ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో జీవితాలను వెల్లదీస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లైన ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు పరిష్కారమయ్యే వరకు పోరడుదామని అన్నారు. అలాగే ఉద్యోగ భద్రత ప్రక్రీయ ఆలస్యం అయిన పక్షంలో కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను




విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టియు ఆదిలాబాద్ అర్బన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ చంద్రశేఖర్, పోచారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

**సమ్మెకు ఏఐటీయూసీ నాయకుల మద్దతు..**
సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలని అప్పటి వరకు పే స్కేల్ కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మెకు శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలియజేశారు. కలెక్టర్ ఛైర్మన్ ఉన్న కమిటిచే ఇంటర్వ్యూలలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా ఎంపికై వివిధ స్థా యిలలో ఉన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ ఉన్నారు.

## చలికి వణికిపోతున్న ఏజెన్సీ వాసులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
అడవుల జిల్లా కుమరం భీం ఆసిఫాబాద్‌లో చలి పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా మళ్లీ పడిపోవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఫెంజల్ తుఫాన్ ప్రభావంతో వారంరోజుల పాటు ఉష్ణోగ్రతలు పెరిగినప్పటికీ మళ్లీ ఒక్కసారిగా పడిపోవడంతో చలికి వణికిపోతున్నారు. నాలుగైదురోజులుగా ఉష్ణోగ్రతలు క్రమేపీ తగ్గుతూ వస్తున్నాయి. శుక్రవారం జిల్లాలో సిర్పూర్(యు) మండలంలో రాష్ట్రంలోనే 8.3డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. చిన్నారులు, వృద్ధులు చలి నుంచి రక్షణ పొందేందుకు నానా తంటాలు పడుతున్నారు. సాయంత్రం 5దాటితే జనాలు బయటికి రావడం లేదు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ముఖ్యంగా అడవులు అధికంగా ఉన్న మండలాలైన తిర్యాణి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, బెజ్జూరు, చింతల మానెపల్లి, పెంచికలపేట, దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), ఆసిఫాబాద్ ప్రాంతాల ప్రజలు చలి నుంచి రక్షణ పొందేందుకు షటర్లు, జర్కిన్‌లు ధరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చీకటైతే చాలు ఇళ్ల ముందు నెగళ్లు ఏర్పాటు చేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. చలితీవ్రత గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తుండడంతో రానున్న రోజుల్లో ఈ తీవ్రత ఏస్థాయిలో ఉంటుందోనన్న ఆందోళన జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది. నిజానికి ఆసిఫాబాద్ ప్రాంతంలో చలితీవ్రత ఎక్కువగానే ఉంటుంది. కానీ ఈసారి సీజన్ ఆరంభం నుంచే చలిపంజా విసురుతుండడంతో జిల్లా కేంద్రంతోపాటు కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రం చీకటి పడితే చాలు జనాలు లేక బోసిపోతోంది. ఉదయం 9దాటితే కానీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు పరిస్థితి ఒకింత దయనీయంగా మారింది. తెల్లవారు లేవగానే పొలం పనులకు వెళ్లే రైతులు, పాలు పోసే వ్యాపారులు, పేపర్ బాయ్స్, వాకర్స్ చలిబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అరకొర వసతుల నడుమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు చలితీవ్రతకు వణికిపోతున్నారు. సరిపడా దుప్పట్లు, రగ్గులు లేక నిద్రలేమి వేదిస్తోందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అనేక వసతిగృహాల్లో తలుపులు, కిటికీలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలితీవ్రత ఒక్కసారిగా పెరగడంతో వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు రక్షణ లేకుండా చలిలో బయటకు వెళ్లితే శ్వాసకోస సంబంధిత ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు..**
జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వారం రోజులు క్రితం తుఫాను ప్రభావంతో చలి తీవ్రత తగ్గి కాస్తంత ఉష్ణోగ్రతలు పెరిగాయి. నాలుగు రోజులుగా తిరిగి ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జిల్లా ప్రజలు వణికిపోతున్నారు. శుక్రవారం 8.3డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**స్వెటర్లు, జర్కిన్‌లకు పెరిగిన గిరాకీ..**
చలి తీవ్రత పెరగడంతో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతోపాటు ఆయా మండలకేంద్రాల్లో స్వెటర్లు, జర్కిన్‌లకు గిరాకీ పెరిగింది. దీంతో వ్యాపారులు సైతం ధరలను అమాంతం పెంచారు.

## రెండు బైక్‌లు ఢీకొని చిన్నారి దుర్మరణం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మండలం సాలేగూడ గ్రామం సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం రెండు బైక్ లు ఢీకొని జన్కాపూర్ కు చెందిన విపాసన ఆరేళ్ల చిన్నారి మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జన్కాపూర్ కు చెందిన మహేష్ మేన కోడలు విపాసన ను తీసుకుని బైక్ పై పంట పొలానికి వెళ్తున్న క్రమంలో సాలేగూడ గ్రామ శివారులోని రహదారిపై ఎదురెదురుగా బైక్ ఢీకొనడంతో మహేష్, విజయ్, విపాసనలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

## తల్లి, కొడుకు అదృశ్యం...

**కన్నెపల్లి, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మండలం లోని కేతనపల్లి గ్రామానికి చెందిన పెరగాని అనూష ఆమె కుమారుడు నవంబర్ 28న అర్ధరాత్రి సమయం ఇంటి నుంచి కనిపించకుండా పోయి నట్లు ఎస్సై శ్యామ్ పటేల్ తెలిపారు. ఆమె మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం రాజ్ కుమార్ ని చేసుకుందన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






# గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

## సంబంధిత శాఖ అధికారులతో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్షా సమావేశం

**మంచిర్యాల, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, అదనపు డి.సి.పి. రాజు ఆటో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, రూట్ అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఎ.ఆర్. ఎ.సి.పి. సుందర్, రీజియన్ కో-ఆర్డినేటర్‌గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్‌రెడ్డి లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, తాగు నీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టిక్కెట్‌పై గత 3 నెలల లోపు దిగిన ఫోటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఎ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్ట్ చేయించుకొని వెబ్‌సైట్‌లో ఉన్న నమూనాలో సంతకం చేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను నిర్ధారించుకోవాలని, పరీక్షా సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు, బ్లూటూత్‌లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్‌టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ.ఎం.ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3, మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 5.30 గం?ల వరకు పేపర్ -4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ. ఎం. ఆర్. షీట్‌లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నాపత్రాలు తరలించే సమయంలో ప్రతి వాహనానికి ఇద్దరు ఆర్మ్‌డ్ పోలీస్ అధికారులను కేటాయించడం జరుగుతుందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక ఎస్ ఐ, ఒక మహిళా పోలీస్ అధికారిని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ అధికారుల నియామకం

**కాగజ్‌నగర్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల ఆంజనేయులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హైదరాబాద్ నల్ల కనకయ్య ప్రధాన కార్యదర్శి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పద్మశాలి సంఘం గడదాసు మల్లయ్య పద్మశాలి భవన్ ఎల్లా గౌడ్ తోట కాగజ్నగర్ నందు శుక్రవారం సమావేశమై పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల నిర్వహణ అధికారులను నియమించారు. ముఖ్య ఎన్నికల అధికారిగా వాసాల ప్రభాకర్ ఎంఈఓ, ఎన్నికల అధికారులుగా కటకం మధుకర్, డిఎస్ఓ.మా మిడాల తిరుపతయ్య ఉపాధ్యాయులు. అనుమాండ్ల రవీందర్ ఉపాధ్యాయులు. గడదాసు గోపి ఉపాధ్యాయులు. అనుమాండ్ల సుధాకర్ ఉపాధ్యాయులు భోగ మధుకర్ వార్డెన్. ముఖ్యన్యాయ సలహాదారుగా పరికిపండ్ల సతీష్ లను అధికారులను పట్టణ పద్మశాలి సేవా సంఘం కాగజ్నగర్ రిజిస్ట్రేషన్ నెంబర్ 99 బై 1990 ఎల్లాగౌడ్ తోట ఎన్నికలు నిర్వహించవలసిందిగా కోరడమైనది. దానికి పై అధికారులు తమ ఆమోదము తెలిపినందున ఏకగ్రీవంగా తీర్మానము చేయనైనది.



# కలసి పోరాడుదాం.. హక్కులు సాధించుకుందాం



**బెజ్జూర్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండల కేంద్రంలో శుక్రవారం మాన్నెవార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య హాజరై మాట్లాడారు. మన్నే వార్లు కూడా రాజ్యాంగం ప్రకారం ఎస్టీలుగా కొనసాగుతున్నారని, విద్య ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వ పథకాలను పొందుతున్నామన్నారు. కొంతమంది మన్నేవార్లు కొలవార్ కాదని ఎస్టీలుగా పరిగణించరాదని, కుట్రలు చేస్తున్నారని దీన్ని మనమందరం కలిసికట్టుగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొలావార్ ఉప తెగ మన్నేవార్లు అయినందునే ప్రభుత్వం ఎస్సీలుగా గురించి పరిగణించడం జరిగిందన్నారు. 2002లో కొందరు రెడ్డి రావులు మన్నేవార్లుగా దొడ్డి దారిన సర్టిఫికెట్లు పొంది ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందారు అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. రాజ్యాంగం పరంగా గుర్తింపు పొందిన తమ కులాన్ని సమాచారం ఇవ్వకుండా తొలగించడం సమంజసం కాదన్నారు. రాజ్యాంగం ప్రకారం గుర్తింపు పొందామని కొలవార్ ఉపకులం మన్నేవార్ అనే ఉద్దేశంతో ఎస్టీలుగా కొనసాగుతున్నామన్నారు. ఇటీవల కొందరు తాము కోలావర్ కాదని తమను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలను తిప్పి కొట్టి తమ హక్కులను సాధించుకునేందుకు మనమందరం కలిసి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సత్తక్క, మంచిర్యాల్ జిల్లా అధ్యక్షులు కమ్మరి భీమయ్య, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, రెబ్బెన మండల అధ్యక్షులు కొడుప వెంకటేష్, కౌటాల మండల అధ్యక్షులు ఆత్రం సత్తయ్య, బెజ్జూర్ మండల అధ్యక్షులు పెద్దల సంతోష్, చింతల మానపల్లి మండల అధ్యక్షులు శంకర్ పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలి

**ముథోల్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో జాతీయ రహదారి పక్కన గల జర్నలిస్ట్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని శుక్రవారం జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క కు ముథోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షఫీఉల్లాఖాన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంత్రి బాసర పర్యటన ముగించుకుని నిర్మల్‌కు వేళ్తుండగా.. ముథోల్ గురుకుల పాఠశాల దగ్గర మంత్రి కొంతసేపు వాహనం ఆపారు. దీంతో జర్నలిస్టులు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని మంత్రిని కోరారు.



# కొనసాగుతున్న కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
కుష్టు నివారణయే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కుష్టు గుర్తింపు సర్వే రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న కుష్టు అనుమానితుల గుర్తింపు సర్వేను ఆయన శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని హామాలీవాడ అర్బన్ హెల్త్ సెంటర్ పరిదిలో పర్యటించారు. ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వే తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనుమానితులు తప్పిపోకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కుష్టు గుర్తింపు సర్వే రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్ సీడీసీ కార్యక్రమంలో భాగంగా కుష్టు అనుమాతుల సర్వే కొనసాగుతుందన్నారు. వీరిని పరీక్షించి కుష్టు ఉందా? లేదా ఇతర చర్మ సంబంధిత వ్యాధులున్నాయని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో లక్ష 76 వేల 426 ఇండ్లకు గాను లక్ష 54 వేల 25 ఇండ్ల సర్వే పూర్తి అయిందన్నారు. అదే విధంగా 6 లక్షల 39 వేల 106 మందిని పరీక్షించి 800 మంది అనుమానితులను గుర్తించడం జరిగిందన్నారు. ఇంకా రెండు రోజుల సమయం ఉందని వంద



శాతం పూర్తి చేసేల ప్రణాళిలు చేసుకోవాలని సూచించారు. కుష్టును ముందస్తుగా గుర్తిస్తే నివారణకు చికిత్సలు పొందవచ్చని తెలిపారు. సర్వేకు వేళ్లే ఆశా కార్యకర్తలు ఏ ఒక్కరు తప్పిపోకుండా పూర్తి స్థాయిలో వివరాలను నమోదు చేయాలన్నారు. తప్పిదలు జరిగితే శాఖ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈనెల 2వ తేదీ నుంచి కుష్టు అనుమానితుల గుర్తింపు సర్వే ప్రారంభమైందని కుష్టు నివారణ అధికారి డాక్టర్ గజానంద్ తెలిపారు. 14 రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలను సేకరిస్తున్నామన్నారు.



## సైన్స్ సంబరాలు జయప్రదం చేయాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పెద్ద ఎత్తున సైన్స్ సంబరాలు జరగనున్న నేపథ్యంలో విజయవంతం చేయాలనీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేశ్వర్, రాజాలు తెలిపారు. రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఈనెల 14 నుండి 16 వరకు ఆదిలాబాద్ టీటీడీసీ కేంద్రంలో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నారని తెలిపారు.

## బహుజన టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు




**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
బహుజన టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంద్రవెల్లి, ఆదిలాబాద్, మావల, బజార్హత్నూర్ మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ. డీఏ బకాయిలు చెల్లించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. రాష్ట్ర నాయకులు యాదయ్య, విజయ్, పురుషోత్తం, రవీందర్, గడుగు మహేందర్ ఉన్నారు.

## బాధ్యతల స్వీకరణ...



**మంచిర్యాల, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## కళాశాలను తనిఖీ చేసిన డీఐఈఓ

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి రవీందర్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలను డీఐఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం ప్రాక్టికల్స్ ల్యాబులు పరిశీలించారు. సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ఆధ్యాపకులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ జాదవ్ గణేష్ కుమార్ అధ్యాపకులు సిబ్బంది ఉన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు పటిష్ట బందోబస్తు

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**ఆసిఫాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 15,16 వ తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో కలిసి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో వసతులను, సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలియజేశారు. అసిఫాబాద్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్, మరియు పిటిజి బాయ్స్ స్కూల్ గల ఎగ్జామినేషన్ సెంటర్లను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులందరూ నిర్ణీత సమయాన్ని కంటే ముందే పరీక్ష కేంద్రాల వద్ద ఉండాలని, పరీక్ష కేంద్రం లో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు పొందిన అధికారి నుండి ఐడి కార్డ్ కలిగి ఉండాలని లేనియెడల వారిని ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరగదని తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలియజేశారు. ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే చీఫ్ సూపర్డెంట్ గారి నోటీసులో తెలియజేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్,ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన రహదారులు కూడలిల వద్ద పరీక్షకు వచ్చే అభ్యర్థులకు మార్గ నిర్దేశం కోసం కొన్ని సూచన బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రూప్-2సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డయల్ 100కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలి



**బెజ్జూర్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జర్నలిస్ట్ పై దాడి చేసిన మోహన్ బాబు పై చట్టరీత్య చర్యతో పాటు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం జిల్లా శాఖ పిలుపు మేరకు బెజ్జూరు మండల కేంద్రంలో ఉప తహసిల్దార్ భీమ్లా నాయక్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు జిల్లా కార్యదర్శి బొజ్జ మహేష్ యాదవ్ ,శ్రీరాం మోహన్ చారి, ఏలేశ్వరం శ్రీకాంత్, రాచకొండ నాగేష్ ,కనికుంట్ల శ్రీనివాస్, సామల తిరుపతి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలకు ఆదిలాబాద్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఈనెల 15, 16 తేదీలలో నిర్వహిం చే గ్రూప్-2 పరీక్ష నేపథ్యంలో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శుక్రవారం పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి బంగారిగూడ, ఆది లాబాద్ నుంచి జైనథ్ మండలం పిప్పరవాడకు



ఉదయం 8:00 గంటలకు ఆర్టీసీ బస్ స్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం బస్ స్టాండ్లో హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. వివరాల కోసం అభ్యర్థులు 8331033707 నంబరును సంప్రదించాలన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ..

### భారీగా నిధులు... సర్కారు ప్రతిపాదనలు - అన్నదాతకు కొత్త ఆశలు

- మరమ్మతు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- రూ.50కోట్లతో గడ్డన్న వాగు సస్యశ్యామలం
- చరాల ప్రాజెక్టు మరమ్మతు
- కడెం అదనపు గేట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- స్వర్ణ కాలువల లైనింగ్‌కు చర్యలు

**నిర్మల్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం భారీ ప్రణాళికను తయారు చేసింది. ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు ఇరిగేషన్ శాఖ అధికారులు సర్కారుకు పంపారు. ముధోల్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు సాగునీటితో పాటు మిషన్ భగీరథ తాగునీటి పంపిణీకి సంబంధించి ఉన్న గడ్డన్న వాగు ప్రాజెక్టు అభివృద్ధికి 50 కోట్ల నిధులతో ప్రతిపాదనలు పంపారు. ఈ నిధులతో ప్రాజెక్టు కరకట్ట మరమ్మతులతో పాటు కాలువలో లైనింగ్ డిస్ట్రిబ్యూటరీల మరమ్మతులు ఇతర అభివృద్ధి పనులకు ఖర్చు చేయనున్నారు. 14వేల ఆయకట్టు లక్ష్యం కాగా ప్రస్తుతం 6, ఎకరాలకు మాత్రమే ఈ ప్రాజెక్టు నీరు అందిస్తున్నారు. పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. 2023 సంవత్సరంలో భారీ వరదలకు కొట్టుకుపోయిన సిరాల సాగునీటి ప్రాజెక్టుకు ప్రభుత్వం 12 కోట్లు మంజూరు చేసింది ఇప్పటికే ఈ ప్రాజెక్టు మరమ్మతులు ప్రారంభం అయ్యాయి. అక్కడి శాసనసభ్యుడు



రామారావు పటేల్ పనులకు శంకుస్థాపన కూడా చేశారు. కడెం ప్రాజెక్టు ప్రస్తుతం 17 గేట్లు ఉండగా నాలుగు గేట్లు బిగించనున్నారు. ఎందుకు 20 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. సారంగాపూర్ మండలం స్వర్ణ ప్రాజెక్టు కాలువల లైనింగ్ కోసం తొమ్మిది కోట్లతో ప్రతిపాదనలు పంపారు. నిధులు వచ్చిన వెంటనే పనులు చేపట్టనున్నారు. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులకు త్వరలోనే మోక్షం కలుగుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రేమ విఫలం కావడం, కుటుంబ కలహాలు, చదువులో రాణించకపోవడం, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడం.. తదితర కారణాలతో ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారి సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం చూపక పోగా.. వారి పిల్లలు, కుటుంబ సభ్యులు అనాథలుగా మారుతున్నారు. ఒక్క క్షణం ఆలోచించగలిగితే ఆత్మహత్య ఆలోచనలను దూరం చేసుకోవచ్చు. అన్ని సమస్యలకు సూసాడ్ అనేది పరిష్కార మార్గం కాదు. పైగా తమవారిని, తమను నమ్ముకున్న వారిని మరింత కష్టాల్లోకి నెడుతుంది.

# సూసైడ్!

## ..కాదు పరిష్కారం

- మానసిక ఆందోళనలో యువతరం
- ఆలోచనలను దూరం చేస్తున్న సెల్ ఫోన్ గేమ్స్
- ప్రేమలు, చిన్న చిన్న తగాదాలతో మనస్తాపం
- ఏ చిన్న సమస్యను తట్టుకోలేని టెంపర్‌మెంట్
- పేరెంట్స్‌తో అటాచ్‌మెంట్ తగ్గడంతోనే సమస్య
- టీనేజ్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలపై ఆందోళన



1 ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడు. మాయమాటలతో అభం శుభం తెలియని బాలికను ట్రాప్ చేశాడు. అతని మాటలు నమ్మిన ఆ మైనర్ ఇంట్లో నుంచి పారిపోయింది. దీంతో ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.

2 మహబూబాబాద్ జిల్లాలోని ఓ మండలానికి చెందిన తొమ్మిదేండ్ల బాలుడికి ఆన్‌లైన్ క్లాసుల కోసం తండ్రి సెల్‌ఫోన్ కొనిచ్చాడు. దానికి బ్యాంక్ అకౌంట్ లింక్ చేసి.. వడ్డు అమ్మగా వచ్చిన రూ.2 లక్షలు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌తో తండ్రి అకౌంట్ నుంచి పోగొట్టాడు.

3 సూర్యాపేటలో ఈ మధ్యనే ఓ డిగ్రీ స్టూడెంట్ సూసైడ్ చేసుకున్నాడు. తల్లిదండ్రులు టెంపుల్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని టైమ్‌లో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గుడి నుంచి వచ్చిన పేరెంట్స్ కొడుకు మృతదేహం చూసి కన్నీరుమున్నీరయ్యారు.

4 రంగారెడ్డి జిల్లా మీర్‌పేట సర్వోదయ నగర్‌లో మరో ఘటన జరిగింది. తండ్రి మందలించాడని పదో తరగతి చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మొబైల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుతుంటే వద్దని వారించినందుకు మనోవేదనతో ప్రాణాలు తీసుకున్నాడు.

...ఇవే కాకుండా సెల్ఫీలు దిగుతూ ప్రమాదాలకు గురై చాలా మంది చనిపోతున్నారు. చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్య చేసుకుని.. తల్లిదండ్రులకు, అయినవారికి కడుపుకోత మిగుల్చుతున్నారు.



### పెరిగిన యువత ఆత్మహత్యలు

ఆధునిక జీవన విధానంలో పిల్లలపై తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయతలు కొరవడటం, వారి కోసం సరైన సమయాన్ని వెచ్చించలేకపోవడం, పిల్లలు ఏమి చేస్తున్నారో పట్టించుకునే సమయం లేకపోవడంతో చాలామంది మానసిక సంఘర్షణకులోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో టీనేజ్, 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు వారే ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు క్రైం రికార్డుల ద్వారా వెల్లడవుతోంది. రోడ్డు యాక్సిడెంట్ల మరణాల తర్వాత రెండో స్థానంలో సూసైడ్స్ ఉంటున్నాయి. తాజాగా ఆన్‌లైన్‌కు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేసులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి.



### సంకేతాలు తెలుసుకోవచ్చు..

ఆత్మహత్యకు పాల్పడాలనుకునే వారిని ముందుగా గుర్తించవచ్చంటున్నారు మానసిక నిపుణులు. డల్‌గా ఉండటం, ఇతరులతో కలవకపోవడం, ఏకాంతంగా గడపడం, ఆకలి, నిద్ర లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం.. విషాద భరితమైన సీరియల్స్ చూడటం, జోక్స్ వచ్చినా స్పందించక పోవడం వంటి లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. అలాంటి వారు తమ మనస్సులోని బాధను ఎదుటి వారితో చెప్పుకోవడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందంటున్నారు. "నాకు చనిపోవాలని ఉంది.. ఈ జీవితం ఎందుకు.. ఏమీ సాధించలేక పోతున్నా" అని సన్నిహితుల వద్ద పదేపదే అనడం. ఆల్కహాల్ ఎక్కువగా సేవించడం, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ చెట్టుకు ఢీకొట్టడం వంటివి చేస్తుంటారని చెపుతున్నారు.

### టీనేజ్‌లోనే ఫోన్‌కు బానిసలు

ఓ కుటుంబం హోటల్లో డిన్నర్‌కు వెళ్లింద నుకోండి. అక్కడ సహజంగా తల్లిదండ్రులు చేసే పని ఏంటంటే.. ఆర్డర్ చేసిన ఫుడ్ వచ్చే దాకా సెల్ ఫోన్లు తీసి చూసుకోవడం. అలాగే, పక్కనున్న పిల్లలకు కూడా ట్యాబ్‌లు ఇచ్చేస్తారు. అందులో ఓ వీడియోనో, లేకపోతే ఏదైనా గేమ్ ప్లే అవుతూ ఉంటుంది. కొన్ని సార్లు భోజనం చేసేటప్పుడు కూడా సెల్ ఫోన్‌ను పదే పదే చూస్తుంటారు. తినేటప్పుడు పిల్లల దగ్గరి నుంచి సెల్‌ఫోన్ తీసుకోవడానికి ట్రై చేస్తే.. వారు గోల గోల చేసేస్తారు. ఇది కచ్చితంగా తల్లిదండ్రులదే తప్పు. పిల్లలకు టైంపాస్ కావడానికి ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వడంలో తల్లిదండ్రుల అలసత్వం ఉంది. (దాన్ని డిపెండెన్సీ సిండ్రోమ్ అంటారు) ఇది హోటల్‌కే పరిమితం కాదు.. చాలా మంది ఇండ్లలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతూ ఉంటుంది.

### యువతలో సమస్యలు

గతంలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడే వారు. కానీ, నేడు ప్రేమ విఫలమవడం.. చదువులో రాణించలేక పోవడం.. మానసిక ఒత్తిడి.. నవ దంపతుల్లో సర్దుబాటు సమస్యలు వంటి కారణాలతో యువతీ, యువకులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

### మానసిక ఆందోళన

ఆత్మహత్య ఆలోచన.. ఒక మానసిక సమస్యే అంటున్నారు డాక్టర్లు. అట్లాంటి వారికి జీవితం విలువ తెలియజేయాలి. చనిపోయేందుకు దారికాదు... బతికేందుకు మార్గం చూపించాలంటున్నారు. స్టూడెంట్స్ సూసైడ్‌కు దారితీసే పరిస్థితులను అధిగమించేలా స్కూళ్లు, కాలేజీల్లో కౌన్సెలింగ్ సెంటర్ల వంటివి ఏర్పాటు చేస్తే మేలంటున్నారు మానసిక వైద్య నిపుణులు.





# మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- ఖానాపూర్ పట్టణ సమీపంలోని మాస్కాపూర్ అర్బన్ పార్కును ప్రారంభించిన మంత్రి సీతక్క
- బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ
- బాసర ఆలయాభివృద్ధి కృషి
- ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
మహిళా అభివృద్దే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం సాయంత్రం ఖానాపూర్ పట్టణ సమీపంలోని మాస్కాపూర్ అర్బన్ పార్క్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విటల్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా క్రాంతి పథకం, బ్యాంకు లింకేజీ, మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళా అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పావలా వడ్డీకే కోటి మంది మహిళలకు రుణాలను అందిస్తామని, మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా 17 రకాల వ్యాపారాలను గుర్తించామని అన్నారు. బ్యాంకు రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడంలో జాతీయ స్థాయిలో అవార్డులు తిసుకుంటున్న మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా హైదరాబాద్ శిల్పారామంలో షాప్స్ మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ, ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలని అన్నారు. అంగన్వాడీ, మహిళా సంఘాల మహిళలకు త్వరలోనే చీరలకు పంపిణీ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. గంగాపూర్ బ్రిడ్జికి 20 కోట్లను మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. 9 కోట్లతో కడెం ప్రాజెక్టు, సదర్ మాట్ బ్యారేజ్ కి నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. మారుమూల గ్రామాల అభివృద్ధి ప్రథమ ప్రాధాన్యతగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ఇద్దరు డాక్టర్లు, 3 అంబులెన్స్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం అంబులెన్సు, ఇందిరా క్రాంతి పథకం మహిళా శక్తి 60 కోట్ల బ్యాంకి లింకేజీ చెక్కును, అలాగే 1 కోటి 30 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళలకు మంత్రి, కలెక్టర్ చెక్కులను అంద జేశారు. అనంతరం సత్తెనపల్లిలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని అధికా రులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ రత్న కళ్యాణి మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శంకరయ్య, తాహసిల్దార్లు శివరాజ్, సుజాత, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## అటవీ కార్యాలయం ఫర్నిచర్‌ను
# జప్తు చేసిన కోర్టు అధికారులు



**జన్నారం, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అటవీ డివిజన్ కార్యాలయంలో గోదావరిఖని లేబర్ కోర్ట్ ఆదేశాల మేరకు లక్షట్ పేట కోర్టు అధికారులు, ఎండి యూసిప్, (బెలీఫ్) ప్రాసెస్ సర్వేయర్లు సాయికుమార్ సంధ్యారాణి శుక్రవారం ఎఫ్డిఓ కార్యాలయంలో ఉన్న, ఫర్నిచర్ ను సీజ్ చేశారు, జన్నారం డివిజన్ కార్యాలయంలో అనిమల్ ట్రాకర్ గా విధులు నిర్వహిస్తున్న బియ్యాల లింగయ్యను అటవీడివిజన్ అధికారులు తొలగించడంతో తాను నష్టపోయానని గోదావరిఖని లేబర్ కోర్టును ఆశ్రయించగా లేబర్ కోర్టు, 18 జూన్ 2024 మళ్లీ విధులలో తీసుకోవాలని డివిజన్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో తిరిగి మళ్లీ బియ్యాల లింగయ్య కోర్టును ఆశ్రయించారు. డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో బియ్యాల లింగయ్యను విధులలో తీసుకోకపోవడంతో అటవీ డివిజన్ కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్ సీజ్ చేయాలని కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేశారు, జన్నారంలోని ఎఫ్డిడిఓ కార్యాలయం, తాలాపేట ఎఫ్ఆర్ఓ కార్యా లయంలో ఉన్న ఫర్నిచర్ టేబుల్లు కుర్చీలు కంప్యూటర్లు బీరువాలు ఒక మహీంద్రా జీప్ ఇతర సామగ్రికోర్టుకు తరలించారు.. మంచిరాల డి.ఎఫ్.ఓ శివ్ ఆసీస్ సింగ్ వివరణ కోరగా.. జరిగింది వాస్తవమేనని, జన్నారం డివిజన్ కార్యాలయంలోని ఫర్నిచర్, తల్లాపేట రేంజ్ కార్యాలయంలోని ఫర్నిచర్, కోర్టు అధికారులు తీసుకెళ్లారన్నారు. దీనిపై హైకోర్టులో కేసు వేసినట్లు తెలిపారు.

# ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ట ప్రచారాన్ని తిప్పికొట్టాలి



- మాది రైతు పక్షపాత ప్రభుత్వం
- తొలి ప్రాధాన్యం కర్షకులకే..
- బీఆర్ఎస్, బీజేపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- బీఆర్ఎస్‌వి చిల్లర రాజకీయాలు
- అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారు..
- ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి
- బాసర ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి
- జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క

**బాసర, డిసెంబర్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ట ప్రచారాన్ని ప్రతి కార్యకర్త ఎండగట్టాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా బాసరలో జివిస్ గార్డెన్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాకు చేరుకున్న ఇంచార్జ్ మంత్రి సీతక్కను మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి, నారాయణరావు పటేల్ ఘన స్వాగతం పలికారు. రైతు భరోసాను ప్రభుత్వం తప్పక అందిస్తుందని ప్రతిపక్ష పార్టీలు కావాలని రైతు భరోసాపై తప్పుడు ప్రచారం చేపడుతున్నాయని రైతులు నమ్మొద్దని సూచించారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, వరి రైతులకు అందిస్తున్న 500 రూపాయల బోనస్, 200 యూనిట్ల కరెంటు మాఫీ, ఉచిత బస్సు, పథకాలను అందిస్తున్నాట్లు మంత్రి తెలిపారు. నిర్మల్ జిల్లా లోని దిల్వాల్‌పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ కి అనుమతులను గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీఆర్ ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ఉసి గోల్పోతుందని ఆరోపించారు. అభివృద్ధికి ఓట్లు పడలేదు గాని అక్షింతలకు ఓట్లు పడ్డాయి నిరాశగా ఉన్నా, ప్రభుత్వం అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. బాసర ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టినట్టు రాష్ట్ర మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి సీతక్క అన్నారు. బాసర ఆలయానికి 50 కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ వేసి అభివృద్ధి చేయాలని ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి సురేఖతో చర్చించామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి, నారాయణరావు పటేల్ ట్రిబుల్ ఐటీ బాసర ఆలయ అభివృద్ధి పరచాలని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావ్ , ఎమ్మెల్సీ దండే విఠల్ , ఆత్రం సుగుణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.